క్లుప్తంగా

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి

పెద్దపప్పూరు: వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని రామకోటి, పాతసుంకులమ్మ కాలనీలో విస్తృత ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, ఎంపీపీ వెంకటరామిరెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెకరట్రీ రవిప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అమర్‌నాథ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పెద్దిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, సర్పంచు ఓబులమ్మ, ఎంపీటీసీ మేకల సరోజ, నామనాంకపల్లి రఘునాథరెడ్డి, వరదాయపల్లి శివారెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, నాగిరెడ్డి, అశోక్ రెడ్డి, సంజీవ రెడ్డి, రామాంజి (మాస్) పుట్లూరు లక్ష్మీనారాయణ, రాజు, లచ్చి, బండారు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనపై అవగాహన అవసరం



ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న దృశ్యం

బుక్కరాయసముద్రం: విద్యార్థులు చదువులతో పాటు పరిశ్రమల స్థాపనపై అవగాహన పెంపొందించుకోవాలని ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలక్రిష్ణ సూచించారు. ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధితోపాటు విద్యార్థులు పరిశ్రమలపై అవగాహన పెంచుకునేందుకు హైదరాబాద్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్స్ (హెచ్‌ఐఈఈ)తో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నామన్నారు. కార్యక్రమంలో టీపీఓ రంజిత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఈఈఈ హెచ్‌ఓడీ డ్బార్ మేరిమాత, ఐక్యూసీ డైరెక్టర్ సాయి చైతన్య కిషోర్, మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం



గేట్స్‌లో ఎన్‌ఎస్‌ఎస్ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి: గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీ పరిధిలోని గుత్తి అనంతపురం గ్రామంలో ఈ నెల 9 నుంచి 15వ తేదీ వరకూ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు స్వచ్ఛ భారత్, డిజిటల్ విద్య ప్రాముఖ్యత, మొక్కలు నాటడం, వడ దెబ్బ నుంచి ఎలా రక్షణ పొందే విధానం, ఓటు హక్కు వినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు శుక్రవారం గేట్స్ కాలేజీలో ముగింపు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గేట్స్ కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ వాణి, ఎండీ రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వో బదిలీ

యల్లనూరు: మండలంలోని చింతకాయమంద వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న శిల్ప బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి-2 సచివాలయానికి బదిలీ అయినట్లు తహసీల్దారు జయ ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కలెక్టరు గౌతమి ఉత్తర్వుల మేరకు వీఆర్వో శిల్పను రిలీవ్ చేశామన్నారు. ప్రస్తుతం తిమ్మంపల్లి వీఆర్వో యమునకు ఇన్‌చార్జ్ ఇచ్చామన్నారు.

ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ



రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు (చెట్నేపల్లి) సచివాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న కాలనీల్లో ఇల్లు నిర్మించుకున్న 1వ వార్డు సచివాలయం పరిధిలో 90 మంది లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గద్దల రూతమ్మ, సచివాలయ కన్వీనర్ దేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు వీరాంజనేయులు, మురళీమోహన్, రమణ, వెంకటేష్, రంగనాయకులు, వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జేసీ కుటుంబానికి షాక్



గన్నెవారిపల్లెలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



తాడిపత్రిలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- గన్నెవారిపల్లిలో 70 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

తాడిపత్రిటౌన్: మండలంలోని గన్నెవారిపల్లి కాలనీవాసులు జేసీ కుటుంబానికి షాక్ ఇచ్చారు. జేసీ పవన్‌రెడ్డి అనుచరులు దాదాపు 70 కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచం రామ్మోహన్‌రెడ్డి, కాలనీ ఇన్‌చార్జ్ ప్రదీప్‌రెడ్డి, ఎంపీటీసీ రవికుమార్ ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆ కాలనీకి వెళ్లి వారికి పార్టీ కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. గన్నెవారిపల్లి కాలనీ జేసీ కుటుంబానికి కంచుకోటగా చెప్పవచ్చు అలాంటి కాలనీలో వరుస చేరికలతో వైఎస్సార్‌సీపీ బలం పుంజుకున్నట్లైంది. పార్టీలో చేరిన వారిలో రజాక్, మైనుద్దీన్, నరేష్‌రాయల్, గంగాధర్, గౌస్, క్రిష్టానాయక్, షరీప్, హీజీభాషా, నరేష్, ముకేష్, జావీద్, మల్లేష్, మహేష్, శివ, నవీన్, గంగరాజు, రామక్రిష్ణ, సాంబశివుడు, లాలు, రవి, రాజు, రవికుమార్, ప్రసాద్, భార్గవ్, రమణ ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఓబులరెడ్డి, పట్టణ, రూరల్ కన్వినర్‌లు జావీద్‌ఖాద్రీ, పల్లె నాగేశ్వరెడ్డి, రామేశ్వరెడ్డి, ప్రభాకర్, వరప్రసాద్, గడం పరమేష్, రాజారెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం 'సీఎంఆర్‌ఎఫ్'

తాడిపత్రిరూరల్: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పేదలకు వరమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. పట్టణంలో శుక్రవారం ఐదుగురికి రూ.1.60 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: మండలంలోని లక్ష్మంపల్లి, పెద్దవడుగూరు, చిన్నవడుగూరు, సి.రామరాజుపల్లి, కాశేపల్లి, ఎ.తిమ్మాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ రకాల జబ్బులతో, ప్రమాదాల్లో గాయపడిన వారు శస్త్ర చికిత్స చేయించుకున్నవారికి ఆయన సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. లక్ష్మంపల్లి పుట్లూరు రామేశ్వరమ్మకు రూ.24 వేలు, సి.రామరాజుపల్లి రేణుకకు రూ.10 వేలు, చిన్నవడుగూరు రవికి రూ.50 వేలు, కాశేపల్లి ఈశ్వరరెడ్డికి రూ.20 వేలు, ఎ.తిమ్మాపురం బొజ్జ లక్ష్మీదేవికి రూ.30 వేలు, పెద్దవడుగూరు బాబ్జీకి రూ.30 వేలు, పెద్దవడుగూరు బసిరెడ్డి రాజకుళ్లాయిరెడ్డికి రూ.40 వేలు, ఎ.తిమ్మాపురం బిల్లీ కొండయ్యకు రూ.1.50 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

యాడికి: మండలంలో పలు గ్రామాల్లో బాధితులకు వైఎస్సార్‌సీపీ నాయకుడు హర్షవర్దన్ రెడ్డి సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ పుప్పల, వెంగన్నపల్లె, కేశవరాయుని పేట, చిక్కేపల్లె, చందన, యాడికి గ్రామాలకు చెందిన 14 మందికి రూ.8.57 లక్షల విలువ చేసే చెక్కులను అందజేశామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కొట్టే వెంకటరామిరెడ్డి నాయకులు అశోక్‌రెడ్డి, జయక్రిష్ణ, రాగుల వెంకటరామిరెడ్డి, శివకేశవరెడ్డి, రామాంజనేయులు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి ఓటు.. అభివృద్ధికి చోటు



ప్రచారంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, సమన్వయకర్త వీరాంజనేయులు, ఆలూరు సాంబశివారెడ్డి

యల్లనూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని శింగనమల సమన్వయకర్త వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం వేములపల్లి, మేడికుర్తి, నిట్టూరు, పెద్దమల్లేపల్లి, పి.యం.కొండాపురం, యల్లనూరు, కోడిమూర్తి, చిలమకూరు, తిరుమలాపురం, అచ్యుతాపురం, జంగంపల్లి, వెన్నపూసపల్లి, పాతపల్లి, లింగారెడ్డిపల్లి, మల్లాగుండ్ల తదితర గ్రామాల్లో ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , నియోజకవర్గ పరిశీలకుడు కొనుదుల రమేష్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డితో కలిసి ఆయన పర్యటించారు. వారు మాట్లాడుతూ సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. యల్లనూరు, వేములపల్లి, నిట్టూరు తదితర గ్రామాల్లో డప్పులతో, బాణసంచా పేల్చి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. యల్లనూరులో మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో గజమాలతో వారిని సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు పసుపులేటి పద్మావతమ్మ, నాయకులు సందీప్‌రాయల్, లలిత, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తంనాయుడు, సర్పంచులు అశోక్‌కుమార్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పెద్దనాగరాజు, సచివాలయ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, వేములపల్లి యోగానందరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సర్వేశ్వరర్‌రెడ్డి, చంద్రమౌళీశ్వరరెడ్డి, మేడికుర్తి సూర్యనారాయణరెడ్డి, జయరామిరెడ్డి, నిట్టూరు శ్రీనివాసులరెడ్డి, నాగేంద్రరెడ్డి, గంగిరెడ్డి, కేశవరెడ్డి, నారాయణరెడ్డి, పెద్దమల్లేపల్లి నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రచారం..

యల్లనూరు మండలంలోని కూచివారిపల్లి, బొప్పేపల్లి, వాసాపురం, బుక్కానపురం, ఆరవేడు, కొడవండ్లపల్లి, చింతకాయమంద, గొడ్డుమర్రి, శింగవరం, కొత్తపల్లి, కల్లూరు, దంతలపల్లి, వెంకటాంపల్లి, నీర్జాంపల్లి గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహిస్తామని జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, పార్లమెంట్ సమన్వయకర్త, ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, నియోజకవర్గ పరిశీలకుడ రమేష్‌రెడ్డి, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరవుతారన్నారు. శనివారం ఉదయం 8 గంటలకు ప్రచారం ప్రారంభం అవుతుందని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహిద్దాం



మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసరెడ్డి

గుంతకల్లుటౌన్: అధికారులు ప్రతి క్షణం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యేటట్లు సమర్థవంతంగా పని చేయాలని గుంతకల్లు నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ వి.శ్రీనివాసరెడ్డి సూచించారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఎన్నికల నిర్వహణపై నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎస్‌హెచ్‌ఓలు, సెక్టార్ అధికారులు, సెక్టోరల్ పోలీసు అధికారులు, రూట్ ఆఫీసర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ 16వ తేదీ సాయంత్రంలోపు నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌలిక వసతులపై నివేదిక అందజేయాలన్నారు. గత ఎన్నికల్లో అతి తక్కువ పోలింగ్ శాతం నమోదైన కేంద్రాల పరిధిలో బ్యాగ్(బూత్‌లెవెల్ అవేర్‌నెస్ గ్రూప్స్) సహకారంతో ఓటర్లను చైతన్యవంతుల్ని చేసి పోలింగ్ శాతం పెంచాలన్నారు. నియోజకవర్గంలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ఎంసీసీ బృందాలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. సీ-విజిల్‌లో వచ్చిన ఫిర్యాదులపై 90 నిమిషాల్లో స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. డీఎస్పీ శివభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ఓ పోలీస్ కానిస్టేబుల్‌ను నియమించడంతపాటు డీఎస్పీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఎలక్షన్ సెల్‌ను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, తహసీల్దార్లు శేషఫణి, భారతి, చంద్రశేఖర్‌నాయక్, ఎంపీడీఓలు శ్రీకాంత్‌చౌదరి, శ్రీనివాసులు, ఎ.శ్రీనివాసరావు, ఎన్నికల డీటీ యు.ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల చెరువు వద్ద నేడు పైలాన్ అవిష్కరణ

శింగనమల: ఎన్నో సంవత్సరాలు నుంచి ఎన్నికల హామీకి నోచుకోని శింగనమల రంగరాయుల చెరువు, నియోజకవర్గంలోని 45 చెరువులను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి లోకలైజేషన్‌ను చేయించారు. ఈ క్రమంలో శింగనమల చెరువు మరువ వద్ద పైలాన్ ఏర్పాటు చేశారు. ఈ పైలాన్‌ను శనివారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆవిష్కరించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ చిక్కాల బాలకృష్ణ తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుదాం

శింగనమల: ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుదామని నియోజకవర్గ ఎన్నికల అధికారి వెన్నెల శ్రీను అన్నారు. శుక్రవారం సాయంత్రం శింగనమల తహసీల్దార్ కార్యాలయంలో శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు తహసీల్దార్లు, ఎంపీడీఓలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్నందున ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడం, ఎంసీసీ కోడ్ అమలు చేయు విషయంలో సూచనలు చేశారు. ఓటు హక్కు సద్వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు.

ఉపాధి పనులు నాణ్యతగా చేయాలి

పెద్దవడుగూరు: ఉపాధి పనులు నాణ్యతగా చేయాలని ఏపీఓ పుల్లారెడ్డి సూచించారు. శుక్రవారం మండల ంలోని పి.కొట్టాలపల్లి, పి.వీరన్నపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూలీలకు వివరించారు. కూలీల హాజరు శాతం పెంచడానికి ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఘనంగా కాన్షీరాం జయంతి

గుత్తి: గుత్తి ఆర్‌ఎస్‌లో శుక్రవారం బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ నాయకులు విజయ్, వసంత కుమార్, మధు, ఉస్మాన్‌సాబ్, జేవియర్, జిలాన్ బాషా పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

గుత్తి: పట్టణంలోని మస్రో సత్రం వద్ద ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు అయింది. సీఐ వెంకటరామిరెడ్డి, ఎస్‌ఐ నబీరసూల్ చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఆటో యూనియన్ అధ్యక్షులు రామాంజి, డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ శుద్ధ జలం

గుత్తి రూరల్: గ్రామాల్లో ప్రతి ఇంటికీ శుద్ధ జలం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పెద్దొడ్డి ఎంపీటీసీ వీరన్న గౌడ్ అన్నారు. మండలంలోని అనగానదొడ్డి గ్రామంలో సీఎండీఎఫ్ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన శుద్ధ జల కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోని ప్రజలు శుద్ధి చేసిన నీటిని తాగాలనే ఉద్దేశంతో సీఎం జగన్ నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ప్రజలు వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ నాయకుడు ఓబుళయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీటి కుళాయి

పెద్దవడుగూరు: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ జల సంఘం కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఏకాంబరం, మహిళా సంఘాల సభ్యులు, సీసీ లు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

యల్లనూరు: మండలంలోని జంగంపల్లి, మేడికుర్తి, పీఎం కొండాపురం తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తహసీల్దారు జయప్రసాద్ పరిశీలించారు. కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించాలని వీఆర్వోలు గురుమూర్తి, శ్రీనివాసులు, శంకర ప్రసాదులకు సూచించారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఆస్తి నష్టం

గుంతకల్లుటౌన్: స్థానిక ఆర్టీటీ కాలనీలో కె.చంద్రశేఖర్ ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా సుమారు రూ.2.50 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. వివరాలు.. శుక్రవారం ఉదయం రోజు మాదిరిగానే చంద్రశేఖర్ కుటుంబసభ్యులు ఇంటికి తాళం వేసి కూలి పనులకు వెళ్లారు. ఇంట్లో నుంచి మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కల వారు ఇంటి తాళాలు పగులగొట్టి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. కాగా కూతురి వివాహం కోసం ఇంట్లో భద్రపరిచిన 3 తులాల బంగారు నగలు, నగదు, దుస్తులు, సరుకులు కాలి బూడిదయ్యాయని బాధితుడు వాపోయాడు. కౌన్సిలర్ లింగన్న, బాధితులు వెంటనే తహసీల్దార్ శేషఫణిని కలసి ఆదుకోవాలని కోరారు.

నేడు వేలం


యాడికి: మండలంలోని గ్రామ పంచాయతీ వద్ద శనివారం ఉదయం 10 గంటలకు మేజర్ పంచాయతీకి సంబందించిన ప్రతి ఫల ఆదాయపు వనరులపై సుంకం వసూలు చేసుకునే హక్కు పొందడానికి వేలం నిర్వహిస్తున్నట్లు ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బస్టాండు, దిన మార్కెట్టు, జంతు వధశాలలకు వేలం నిర్వహిస్తున్నామని, ఆసక్తి ఉన్న వారు రూ.లక్ష డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు.

బాలికలను చదివించాలి

నార్పల: బాలికలను తప్పకుండా చదివించాలని ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి సూచించారు.పోషణ పక్వాడ్‌లో భాగంగా గురువారం ఆమె మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు పౌష్టికాహారం, చదువు ప్రాముఖ్యత, బాల్య వివాహాల నిర్మూలణపై అవగాహన కల్పించారు. ఎవరైన బాల్య వివాహాలను ప్రేరేపిస్తే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి మంజునాథ్, ప్రొటెక్షన్ అధికారి చంద్రకళ, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ క్రిష్ణమాచారి,సిడిపీఓ భారతి,సూపర్‌వైజర్లు మధుమాలని,సునాలిని తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో ఢిల్లీశ్వరి సూచించారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం సూపర్‌వైజర్లు పుష్పావతి, క్రిష్ణవేణితో కలిసి కసాపురం గ్రామంలో ఆమె పర్యటించారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆమె సూచించారు.

పోలింగ్ శాతాన్ని పెంచాలి



అవగాహన కల్పిస్తున్న ఆర్వో రామభూపాల్‌రెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు

తాడిపత్రి అర్బన్: వచ్చే ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని ఎన్నికల రిటర్నరింగ్ అధికారి రామభూపాల్‌రెడ్డి సూచించారు. పోలింగ్ శాతాన్ని పెంచే కార్యక్రమంపై స్వయం సహాయక మహిళా సంఘాలకు శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, నోడల్ అధికారి రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ వెలుగు సీసీలు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈవీఎంల యంత్రాల పనితీరుపై బీఎల్వోలకు, సెక్టోరల్ ఆఫీసర్లకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఆంజనేయులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్, తాడిపత్రి, పెద్దపప్పూరు, యాడికి, పెద్దవడుగూరు మండలాలకు చెందిన తహసీల్దార్లు, ఎంపిడిఓలు, బీఎల్వోలు, సెక్టోరల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓటు మన బాధ్యత

తాడిపత్రి అర్బన్: ఓటు విలువను బాధ్యత, భవితవ్యంగా గుర్తెరిగి ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తహసీల్దార్ ఆంజనేయులు కోరారు. శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్‌లో ఓటర్లను చైతన్యపరిచేందుకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్, ఎంఈఓ నాగరాజు, నోడల్ అధికారి రాజ్యలక్ష్మి, బీఎల్‌ఓలు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై నేడు అవగాహన

పుట్లూరు: మండలకేంద్రంలో శనివారం ఓటు హక్కు వినియోగంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

గుత్తి: ఏపీ గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని గుత్తి ఏపీ రెసిడెన్షియల్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 5వ తరగతిలో ప్రవేశం, 6,7,8 తరగతుల్లో ఖాళీ సీట్లకు నెలాఖరులోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

శ్మశాన వాటిక వివాదానికి పరిష్కారం

పుట్లూరు: మండలంలోని ఎల్లుట్లలో శ్మశాన వాటిక వివాదానికి రెవెన్యూ అధికారులు, పోలీసులు పరిష్కారం చూపారు. శ్మశాన వాటిక స్థలం వద్ద భవిష్యత్తులో వివాదం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ హేమాద్రి, ఆర్‌ఐ క్రిష్టప్ప, వీఆర్‌ఓ నరసింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న కేతిరెడ్డి హర్షవర్దన్‌రెడ్డి

యాడికి: అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు కేతిరెడ్డి హర్షవర్దన్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామరాజుపల్లె, కొత్తపల్లె, తూట్రాళ్లపల్లె గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ పేదలకు న్యాయం జరగాలంటే వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి రెండో సారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని సీఎంగా చేసుకుందామన్నారు. టీడీపీ నేతలు, పచ్చ గ్యాంగ్ చేసే అసత్య ప్రచారాలను, వాగ్దానాలు నమ్మితే 2014లో లాగా మరోసారి మోసపోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో తూట్రాళ్లపల్లె సర్పంచు సంజీవరాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, రాయలచెరువు ఉప సర్పంచు ప్రవీణ్‌కుమార్ యాదవ్, సింగిల్‌విండో అధ్యక్షుడు కొట్టే వెంకటరామిరెడ్డి, నాయకులు భోగాతి బ్రహ్మానందరెడ్డి, సుబ్బయ్య, ముత్యాల రెడ్డి, చిదంబరి నాయుడు, రంగనాయకులు రెడ్డి, మనోహర్‌రెడ్డి, మల్లికార్జున, ప్రసాద్, రవి, నారాయణరెడ్డి, బాబు, నారాయణస్వామి, నాగేష్, రసీద్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



ప్రజలకు సూచనలిస్తున్న అసిస్టెంట్ కమాండెంట్ ధర్మేంద్ర

బుక్కరాయసముద్రం: వచ్చే ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ కమాండెంట్ ధర్మేంద్ర హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని చెన్నంపల్లి, కేకే అగ్రహారం, సంజీవపురం, బీకేఎస్ గ్రామాలలో సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులు కవాతు నిర్వహించారు. ధర్మేంద్ర మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యాక్రమాలు జరుగుతున్నట్లు అయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు, కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

శింగనమల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ప్రశాంతంగా ఉండాలని శింగనమల సీఐ శ్రీధర్ సూచించారు. శింగనమల సర్కిల్ పరిధిలోని శింగనమల, గార్లదిన్నె, నార్పల మండలాల్లో ప్రజలు ఘర్షణలకు దూరంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వాటిని పోస్టు చేయవద్దని సూచించారు.

గార్లదిన్నె: గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ మహమ్మద్ గౌస్ హెచ్చరించారు.శుక్రవారం ఎస్‌ఐ మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా గ్రామాల్లో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం



గుంతకల్లులో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓలు మస్తాన్‌రావు, సుబ్బరాయుడు

గుంతకల్లు: సోమవారం నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓలు మస్తాన్‌రావు, సుబ్బరాయుడు తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన 10వ తరగతి సెంటర్లను శుక్రవారం వారు పరిశీలించారు. మౌలిక వసతులు, ఇతర ఏర్పాట్లుపై ఆరా తీశారు. వారు మాట్లాడుతూ దాదాపు 2,600 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. ఇందుకు కోసం 8సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఆయా సెంటర్లకు ఒక సూపరింటెండెంట్‌తోపాటు డైరెక్టర్ ఉంటారన్నారు. 128 మందికి పైగా ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. వీరికి పర్యవేక్షులుగా తాము వ్యవహరిస్తామన్నారు. విద్యార్థులు ఆరగంట ముందే పరీక్ష సెంటర్లకు చేరుకోవాలన్నారు.

గార్లదిన్నె: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి తారా చంద్రనాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలం కేంద్రం గార్లదిన్నె, కల్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో, మోడల్ స్కూల్‌లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మండల వ్యాప్తంగా 883 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు.